దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 236 | మంగళవారం 01. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## నీటి వాటాను తరలిస్తున్నా రేవంత్ ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు



- "ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో సాగునీటి కష్టాలు తీవ్రం
- మరోవైపు బేసిన్‌తో సంబంధం లేని ప్రాంతాలకు ఏపీ నిబంధనలు ఉల్లంఘిస్తూ, యథేచ్ఛగా నీటిని తరలిస్తోంది.
- మాల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, నాగార్జున సాగర్ కుడి కాల్వ.
- రంగారెడ్డి, పాలమూరు, నల్లగొండ సహా తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తీరని ద్రోహం
- ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన కేఆర్ఎంబీ సైతం పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గం.

# ధరణిని బంగాళాఖాతంలో కలిపాం... నారాయణపురం రైతులకు పట్టాలు పంచుతున్నాం

- రాష్ట్ర ప్రజలకు ఒక్కొక్క హామీ నెరవేరుస్తుంటే ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు
- ప్యారగాన్ చెప్పుల నుండి పాల వ్యాపారం వరకు హరీష్ రావు ప్రస్థానం
- ఉద్యమ సమయంలో అనేకమంది ఆత్మహత్యలకు కారకుడు అగ్గిపెట్టరావు
- పదేండ్ల మీ పాలనలో... రెండున్నరేండ్ల కాంగ్రెస్ పాలనలో చర్చకు సిద్ధమా?
- ఇందిరమ్మ ఇల్లు లేనిల ఊరిలో మేము ఓటు అడగం...
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్
- అధికారంలోకి రాకముందు నుంచే నారాయణపురం రైతు సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ
- కోదండ రెడ్డి,భూమి సునీల్ టీం తో నారాయణపురం భూ సమస్యకు పరిష్కార మార్గం
- ఎన్నికల హామీ,రెవెన్యూ అధికారుల కృషితో భూ సమస్యకు పరిష్కారం సాధ్యం
- కేసముద్రం అభివృద్ధికి స్థానిక ప్రజల సహకారం అభినందనీయం
- వేం నరేందర్ రెడ్డి
- కాంగ్రెస్ చెప్పిందే చేస్తాం.. చేసేదే చెబుతాం..ఇది మాటల ప్రభుత్వం
- కాలయాపన చేస్తూ నిరుద్యోగులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేయలేదు
- మంత్రి సీతక్క
- వేం నరేందర్ రెడ్డి కృషితోనే నారాయణపురం రైతులకు పట్టాలు
- సమస్య కొలిక్కి రాష్ట్ర యంత్రాంగాన్ని ఒక్కతాటిపైకి తీసుకువచ్చారు
- ఎన్నికల్లో చెప్పినట్టుగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపాం
- ఎమ్మెల్యే మురళి నాయక్



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 31:**
పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ ప్రజా పాలనపై చర్చకు సిద్ధమని, మేము ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఊరిలోనే ఓటు అడుగుతాం... మీరు కూడా డబుల్ బెడ్ రూమ్ కట్టించిన ఊరిలోనే ఓటు అడుగుతారా అంటూ ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు గృహ నిర్మాణాల, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. కేసముద్రం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో జరిగిన 33 / 11 కే వి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం, కేసముద్రం పురపాలక సంఘం నూతన భవన నిర్మాణ శంకుస్థాపన, ఇనుగుర్తి సీరోల్ దంతాలపల్లి తాసిల్దారు కార్యాలయాల శంకుస్థాపన మరియు రైతుల భూ సమస్య అయినా నారాయణపురం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షాలను దుయ్యబట్టారు. రెవెన్యూ పరంగా తీవ్ర ఇబ్బందులు ఉన్న ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూ వెళుతుంటే ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదని,వారికి పేదలు అభివృద్ధి చెందుతుంటే ఇష్టం లేక అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి ఎన్ని కుట్రలు చేసిన మున్సిపాలిటీ ఎన్నికలలో 90% సీట్లు గ్రామపంచాయతీ ఎన్నికలలో 85 శాతం సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం జరిగిందని అన్నారు.ఇదే మా పాలనాదక్షతకు నిదర్శనమని, మీరు ఏడ్చేకొద్దీ ప్రజలు మమ్ములను ఆశీర్వదిస్తూనే ఉంటారని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని ఇందిరమ్మ రాజ్యంలో 25 లక్షల భూమిలేని పేదలకు భూమిని పంచిపెట్టామని తెలిపారు. తుంగతుర్తిలో కూడా 3400 ఎకరాల 15 రెవెన్యూ గ్రామాల్లో పట్టాలు ఇచ్చామని తెలిపారు. నారాయణపురం లాగానే తుంగతుర్తి, సత్తుపల్లి, ములుగు తదితర ప్రాంతాలలో రైతులకు హక్కు పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా కానీ ఆ రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతులకు హక్కు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అప్పులో ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెడుతూ ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఆర్టీసీ ఉచిత రవాణా, మహిళా సంఘాలకు రుణాలు, ఉద్యోగస్తులకు నెల నెల జీతం వంటి అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. కేసముద్రానికి వేం నరేందర్ రెడ్డిఎన్నో నిధులు తెస్తున్నాడని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అనుకున్నదే తడవుగా నిధులను రాబట్టుతున్నాడని ఈ సందర్భంగా వారు తెలిపారు.

### పేగు బంధం కన్నా సాగు భూమి బంధం గొప్పది

పేగు బంధం అయినా పోతుంది కానీ సాగు భూమితో ఉన్న అనుబంధం తరతరాలుగా అలాగే ఉంటుందని ఆ బంధం ఆత్మగౌరారంతో కూడిన బంధం అని స్త్రీ శిశు క్షేమ శాఖా, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. వేం నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే మురళి నాయక్ మహబూబాబాద్ జిల్లా పై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని, ఈ జిల్లాకు అనేక నిధులు వస్తున్నాయని అన్నారు. ఈనాడు బిఆర్ఎస్ పార్టీ 1000 రోజుల పాలనలో ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారని, కానీ గత తమ పది సంవత్సరాల కాలంలో ఏం చేశారని ప్రశ్నించారు. అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తూనే మహిళలకు 67 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణం మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల నిండా ముంచారని నోటిఫికేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి పేపర్ లీక్ చేసేవారని వారి జీవితాలతో చెలగాటం ఆడాలని ధ్వజమెత్తారు. కానీ నేడు రేవంత్ రెడ్డి చేసేదే చెబుతాడు చెప్పేదే చేస్తాడు అనే విధంగా ప్రతి పనిని ఫటాఫట్ చేసుకుంటూ పోతున్నాడని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

### నారాయణపురం భూ సమస్యపై నరేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ

నారాయణపురం భూ సమస్యపై వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని తద్వారానే ఎన్నో సంవత్సరాల ఇట్టి భూ సమస్యకు పరిష్కారం జరిగిందని మహబూబాబాద్ శాసనం సభ్యులు డాక్టర్ మురళి నాయక్ తెలిపారు.అధికారంలోకి రాకముందు నుండే నారాయణపురం రైతుల భూ సమస్యలను గ్రామసభలు పెట్టి రైతుల నుండి వారి అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగిందని,గంట సంజీవరెడ్డి స్థానికంగా ఉండడం వల్ల నిత్యం ఇట్టి సమస్యపై అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేశారని అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేసి రైతులకు హక్కు పత్రాలు ఇస్తామన్నట్లుగానే నేడు నారాయణపురం రైతులకు భూమి హక్కు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే మహబూబాబాద్ లో ఉన్న ఎమ్మార్వో ఆఫీస్ కు నూతన భవనం కేటాయించాలని ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్,ఎమ్మెల్యే నాగరాజు,గండ్ర సత్యనారాయణ, గ్రంథాలయ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, ఈ సంద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత, వైస్ చైర్ పర్సన్ అల్లం రమా, అధికారులు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిస్, రెవెన్యూ సెక్రెటరీ లోకేష్, జిల్లా ఎస్పీ శబరీష్,మున్సిపల్ డిసిసి అధ్యక్షులు ఉమా మురళి నాయక్, అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, బండారు వెంకన్న, సమ్మయ్య గౌడ్, భానోత్ వెంకన్న,దయాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ మెంబర్లు, వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.





## నేపాల్‌లో మరో జల ప్రళయం..

- మరో హై అలర్ట్ జారీ
- నేపాల్‌లోని భోటే కోశి నదికి ఆకస్మిక వరద హెచ్చరిక జారీ
- నదిలో ప్రవాహం పెరిగిన శబ్దాలు రావడంతో అప్రమత్తమైన అధికారులు
- రసువా, నువాకోట్, ధాదింగ్ జిల్లాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచన
- సహాయక చర్యల్లోని సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి



నేపాల్: ఇటీవలే హిమానీనదం విస్ఫోటనం కారణంగా తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న నేపాల్‌ను మరో ముప్పు భయపెడుతోంది. భోటే కోశి నదిలో నీటి ప్రవాహం ఆకస్మికంగా పెరగడంతో జాతీయ విపత్తు అవాయ తగ్గింపు, నిర్వహణ అథారిటీ (ఎన్‌డీఆర్ఆర్ఎంఏ) నేడు తీవ్ర వరద హెచ్చరికలు జారీ చేసింది. నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు, స్థానిక అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ మిగతా 2లో..

## సెమీ కండక్టర్ తయారీలో పెట్టుబడులు పెట్టండి

- తెలంగాణ-జర్మనీ లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటుకు సహకరించండి
- జర్మన్ ఇండియన్ బిజినెస్ అలయన్స్ ప్రతినిధులతో సమావేశం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు




**తొలి సమయం హైదరాబాద్**
సెమీ కండక్టర్ తయారీ రంగంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా జర్మనీ కంపెనీలను ప్రోత్సహించాలని జర్మన్ ఇండియన్ బిజినెస్ అలయన్స్(జీఐబీఏ) ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. కెల్‌స్టర్‌బాక్ నగర మేయర్ మాన్‌ఫ్రెడ్ ఓకెల్ నేతృత్వంలో జీఐబీఏ ప్రతినిధులు సోమవారం సెక్రెటేరియట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్స్, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, అడ్వాన్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, ప్రెసిషన్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్, ఆటోమేషన్ తదితర రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, అనుకూలతలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని సెమీ కండక్టర్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు వేగవంతమైన అనుమతులు, మౌలిక వసతులు, పెట్టుబడి ప్రోత్సాహకాలు, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాల్లో పూర్తి సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు.

## నేను పిరికిదాన్ని కాదు



**టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత**

**తొలి సమయం హైదరాబాద్**
బీఆర్ఎస్ పార్టీ నుంచి తనను సస్పెండ్ చేయడంపై టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత భావోద్వేగానికి గురయ్యారు. పార్టీ కోసం తనను జైలుకు పంపారని పెద్ద పెద్ద నాయకులే చెప్పారని, ఆ తర్వాత పార్టీలో నుంచే తనను బయటకు పంపారని, ఎందుకు ఇలా చేయాలంటూ కన్నీటి పర్యంతమయ్యారు. నిజామాబాద్‌లో నిర్వహించిన టీఆర్ఎస్ పాంచజన్య సభలో ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తీరును ఎండగట్టారు. సొంతగా పార్టీ పెట్టిన తర్వాత తొలి సారి నిజామాబాద్ గడ్డకు వచ్చిన కవిత.. కన్నీటి పర్యంతమైనంత మాత్రాన తాను పిరికిదాన్ని కాన న్నారు. ఎంతో బాధ, ఆవేశంతో వచ్చిన కన్నీర న్నారు. దీంతో ఆ ప్రాంగణమంతా.. కవిత సీఎం.. సీఎం.. అనే నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు. కవిత బోరున విలపించడంతో.. అక్కడున్న మహిళలు సైతం కంటతడి పెట్టుకున్నారు. తెలంగాణలో ఇంకా చేసుకోవాల్సిన మంచిపనులెన్నో ఉన్నాయని, అందుకే పార్టీ పెట్టానన్నారు. తనను పుట్టింటి నుంచి బయటకు పంపితే.. తన అత్త, మామలు ఒక్కమాట కూడా అనకుండా కడుపులో పెట్టుకుని, కన్నబిడ్డలా చూసుకున్నారన్నారు. ఆర్నెల్లు జైలుకెళ్లి వచ్చిన తనను ఆదరించాల్సిన పుట్టినిల్లు బయటకు పంపేసిందని మరోసారి కన్నీరు పెట్టుకున్నారు.



## కరవు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర

- ఆంధ్ర ప్రదేశ్ సీఎం చంద్రబాబు
- వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను జాతికి అంకితం చేసిన సీఎం
- మాట ఇచ్చాను.. నిలబెట్టుకున్నాను. పునాది వేశాను.
- ప్రాజెక్టును పూర్తి చేశానని సగర్వంగా చెబుతున్నాను.
- ఇది నా అదృష్టం. 30 ఏళ్ల క్రితం 1996లో ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేశాను.
- 30 ఏళ్ల తర్వాత మొదటి దశ ప్రారంభించి జాతికి అంకితం చేశాను.
- నాడు చేసిన సంకల్పం.. నేడు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారింది.
- ఇది భగీరథ ప్రయత్నం.. కొండలు వస్తే తొలిచి ముందుకెళ్లాం.
- ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన ప్రజలకు పాదాభివందనం చేస్తున్నాను.

# మండల విద్యావనరుల కేంద్రంలో రెగ్యులర్ ఉద్యోగులను నియమించాలి.

**వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఎంఐఎస్ కో ఆర్డినేటర్ల సంఘం రాష్ట్ర ప్రతినిధులు**



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 31:**
తెలంగాణ సమగ్ర శిక్షా శాఖలోని మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఈఓ ఆఫీస్)లో 14 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్లను క్రమబద్ధీకరణ (రెగ్యులరైజ్) చేయడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంఐఎస్ రాష్ట్ర సంఘం ప్రతినిధులు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని వారి స్వగ్రామం అర్పనపల్లిలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు తౌటి నరేష్ మాట్లాడుతూ పేపర్ నోటిఫికేషన్ ద్వారా,రిజర్వేషన్ మరియు రోస్టర్ పాయింట్లను పాటిస్తూ, రాత పరీక్షలో వచ్చిన మెరిట్ ఆధారంగా పూర్తి పారదర్శకంగా జిల్లా కలెక్టర్ చైర్ పర్సన్ గా ఉన్నటువంటి సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపికైన ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లను రెగ్యులరైజ్ చేసి మండల విద్యావనరుల కేంద్రంలో బాధ్యతలు అప్పగించాలని కోరారు. రెగ్యులర్ అయ్యేవరకు పే స్కేలు వర్తింపజేయాలని కోరారు.
అలాగే ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లకు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్,రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా జీతాల పెంపు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ల రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ ఖాదర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల సుదర్శన్, వరంగల్ జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## "మేనమామ ఇంటి సంగతి మేనత్తకు తెలియదా?"

**-- హరీష్ రావు పై పొంగులేటి వ్యంగ్యం**



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 31:**
మేనమామ ఇంటి సంగతి మేనత్తకు తెలియదా? అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ హరీష్ రావు పై కేసముద్రంలో జరిగిన సభలో వ్యంగ్యాసం సంధించారు. తెలుగు సామెత అయిన మేనమామ ఇంటి సంగతి మేనత్తకు తెలియదా?? మేనమామ ఇంటి సంగతి అమ్మకు తెలువదా అనే సామెత మనం విరివిగా వాడుతూ ఉంటాం.. దానిని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హరీష్ రావుకు, కల్వకుంట్ల కవితకు ఇద్దరికీ అన్వయింపజేసేలా రాజకీయ వ్యంగ్యాస్త్రం సంధించారు. కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వచ్చి వేరే పార్టీ పెట్టుకున్న నాటినుండి వరుసకు బావ అయిన హరీష్ రావు పై నిత్యం విమర్శలు చేస్తూనే ఉంది. ఇటీవల హరీష్ రావు రాజకీయాల్లో రాకముందు ప్యారగాన్ చెప్పులు వేసుకొని తిరిగేవాడని ఇప్పుడు పాల వ్యాపారం లోకి దిగి వ్యాపారం చేస్తున్నారని కవిత అన్న విషయాన్ని, అలాగే అనేక విషయాలని వారిద్దరికీ తెలిసే ఉంటుందని, మేనమామ పుట్టినిల్లు అమ్మ పుట్టినిల్లు ఒక్కటే కాబట్టి ఇద్దరి విషయాలు ఇద్దరికీ తెలుస్తాయి కాబట్టి ఇట్టి సామెతను వారి ఇరువురికి అన్వయింప చేసేలా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యంగ్యంగా మాట్లాడారు. గతంలో కల్వకుంట్ల కవిత, హరీష్ రావు ఇద్దరు ఒకే పార్టీలో ఉన్నారని ఎవరెవరు ఏమి చేసింది కూడా ఇరువురికి తెలిసే అవకాశం ఉంటుందని చలోక్తి విసిరారు. అలాగే హరీష్ రావు అగ్గిపెట్టి రావు అని అమాయకమైన యువకుల ఆత్మహత్యలకు తెలంగాణ ఉద్యమ సమయంలో కారణమని ఆరోపించారు. తలకిందులుగా తపస్సు చేసిన, పొర్లు దండాలు పెట్టిన ఇది ప్రజా ప్రభుత్వం అని పేదలకు సంక్షేమ పథకాలు ఎట్టి పరిస్థితిలో అందేలా చూస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## మాస్టర్. అథ్లెటిక్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ మీట్ 2026 లో మెరిసిన నరసింహుల పేట మహమ్మద్ కాజామియా....



**తొలి సమయం మహబూబాబాద్ ఆగస్టు 31**



మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసిఏషన్ తెలంగాణా స్టేట్ " ఆఫ్ సీజన్ " అథ్లెటిక్ మీట్ 2026, జింఖానా గ్రౌండ్ సికింద్రాబాద్ - 30 - 08. 2026 నిర్వహించిన మీట్ లో మహబూబా బాద్ జిల్లా. నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన. మహమ్మద్ ఖాజామియా 65 ం సంవత్సరముల ఏజ్ గ్రూప్ విభాగములో పాల్గొని, 400- వందలమీటర్ల పరుగు పందెం పరిగెత్తిప్రయత్నం మూడవ స్థానం లో నిలిచి కాంస్యపథకం మరియు 1500 మీటర్ల పరుగు పందెం లో పరుగెత్తి మూడవ స్థానం లో నిలిచి కాంస్య పథకం సాధించి తన ప్రతిభను చాటుకున్నారు తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసిఏషన్ అధ్యక్షులు. శ్రీ మర్రి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఖాజామియా పథకాలు తీసుకోవడం సంతోషంగా ఉన్నదని తెలిపారు

## డబుల్ బెడ్‌రూం పంపిణీ రచ్చ రచ్చ..

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ రసాభాసగా మారింది. సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు పాల్గొని డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసి, ఇళ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. 444 ఇళ్లకు గాను 103 ఇళ్లకు పట్టాలిచ్చి గృహప్రవేశం చేయించారు. పూర్తిస్థాయిలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను లబ్ధిదారులందరికీ అప్పగించకపోవడంతో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఆందోళనకు దిగారు. పెద్ద ఎత్తున ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ వ్యతిరేక నినాదాలు చేశారు.ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్‌ను అడ్డగింత డబుల్ బెడ్‌రూం ఇళ్ల గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ భాస్కరరావును ఇళ్లు అప్పగించని లబ్ధిదారులు అడ్డుకున్నారు. ఈ రోజే తమకు కూడా గృహప్రవేశం చేయించాలని నిలదీశారు. కొంతమందికి ఇల్లు కేటాయించి, మాకు మాత్రం ఎందుకు ఇవ్వడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు కలగజేసుకొని ఆందోళనకారులను చెదరగొట్టి అరెస్టులు చేయడానికి ప్రయత్నం చేశారు. వెంటనే ఇళ్ల పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్‌రూం ఇళ్లను అప్పగించకపోతే తామే స్వయంగా స్వాధీనం చేసుకుంటామంటూ లబ్ధిదారులు హెచ్చరించారు.
ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి డబుల్ బెడ్‌రూం ఇళ్ల సముదాయంలోని బ్లాక్ నంబర్ 6 వద్ద కొబ్బరికాయలు కొట్టి, రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాలను ప్రారంభించారు. కొందరికి మాత్రమే ఇళు ఇచ్చి మిగతా లబ్ధిదారులను కాంగ్రెస్ పాలకులు మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రిబ్బన్ కట్ చేసిన ప్రదేశంలోనే మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుల భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేకు వ్యతిరేక నినాదాలు చేస్తూ మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

# రెండు రాష్ట్రాలు.. ఇద్దరు అధికారులు.. ఒక్కటే నిజాయితీ!

- **తెలంగాణలో శివనాధుల శ్రీనివాస్..**
- **ఆంధ్రాలో కడప శ్రీరామ్: 32 బదిలీల రియల్ లైఫ్ 'సీతయ్య'లు!**

**హైదరాబాద్ / అమరావతి:**
రాష్ట్రాలు వేరైనా, ప్రాంతాలు మారినా.. అధికార పీఠాలపై కూర్చున్న పాలకుల స్వార్థ రాజకీయాలు, సిన్సియర్ అధికారులపై చూపే కక్షసాధింపు ధోరణి మాత్రం ఒక్కటేనని నిరూపిస్తున్నాయి రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఘటనలు. రికమండేషన్ లెటర్లకు లొంగకుండా, రాజకీయ ఒత్తిళ్లకు తలవంచకుండా 'రూల్ బుక్' ప్రకారం డ్యూటీ చేసుకుపోయే నిజాయితీపరులకు వ్యవస్థ ఇచ్చే బహుమతి కేవలం 'బదిలీల వేటు' మాత్రమేనని చాటుతున్నారు ఇద్దరు పోలీస్ అధికారులు.

**తెలంగాణ 'మిలిటరీ మార్క్' ఆఫీసర్: సిఐ శివనాధుల శ్రీనివాస్**
భారత సైన్యంలో దేశ సరిహద్దులను కాపాడి, అదే క్రమశిక్షణతో పోలీస్ శాఖలో అడుగుపెట్టిన బహుముఖ ప్రజ్ఞాశీలి మహబూబాబాద్ కు చెందిన శివనాధుల శ్రీనివాస్. కేవలం 16 ఏళ్ల సర్వీసులోనే ఏకంగా 32 బదిలీలను ఎదుర్కొన్నారు. భద్రాచలం, మొతుగూడెం లాంటి ఏజెన్సీ ప్రాంతాల నుండి ఇంటెలిజెన్స్, టాస్క్‌ఫోర్స్, ఉమెన్ సేఫ్టీ వింగ్, కమాండ్ కంట్రోల్, ఆదిలాబాద్ వీఆర్ వరకు రాష్ట్రమంతటా ఆయనను లూప్ లైన్లలో తిప్పినా.. నిజాయితీలో ఏనాడూ రాజీపడలేదు.



ఆంధ్రప్రదేశ్ 'రియల్ లైఫ్ సీతయ్య': కడప సిఐ శ్రీరామ్

ఆంధ్రప్రదేశ్‌లో 18 ఏళ్ల కెరీర్‌లో 32వ సారి బదిలీ వేటును ఎదుర్కొంటూ వార్తల్లో నిలిచారు కడప సిఐ శ్రీరామ్. ఒక చోట స్థిరంగా ఉండనివ్వకుండా వరుస బదిలీలు చేస్తున్నా.. "ఎవరి మాటా వినని రియల్ లైఫ్ సీతయ్య" లాగా చట్టాన్ని చట్టంలా అమలు చేస్తూ తన డ్యూటీ తాను చేసుకుపోతున్నారు.

**పోలీస్ ఐం పాలసీ: పాలకులను నిలదీస్తున్న నిజాయితీ**
'POLICEµ లోని 'జు' పదం తీసేసి " పెడితే ƒూూ×జ్' అవుతుంది. రాజకీయ నాయకులకు కావాల్సింది ప్రజా రక్షణ కోసం నిలబడే సమర్థవంతమైన పోలీస్ వ్యవస్థా?కాదు...తమ స్వప్రయోజనాల కోసం రూపొందించుకునే స్వార్థపూరిత పాలసీయా? అన్న ప్రశ్నలను ఈ ఇద్దరు అధికారుల ప్రస్థానం సూటిగా సంధిస్తోంది. పైరవీలు, రికమండేషన్ లెటర్లు ఇచ్చేవారికి కీలక పోస్టింగులు దక్కుతుంటే.. నిజాయితీగా ఉండే శ్రీనివాస్, శ్రీరామ్ లాంటి అధికారులకు లూప్ లైన్లు, రికార్డు స్థాయి బదిలీలు మిగులుతున్నాయి. అయితే, ఎన్నిసార్లు బదిలీ చేసినా వారి ఆత్మగౌరవాన్ని తగ్గించలేమని, ప్రజల గుండెల్లో ఈ ఇద్దరు అధికారులు నిజాయితీకి నిలువెత్తు రూపాలుగా నిలిచారని నిరూపితమవుతోంది.

**డి. వై. గిరి**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**సెల్ : 7013667743**

# భారత్ కో జానో -- 2026 పరీక్షకు విశేష స్పందన

- **26 పాఠశాలలు -- సుమారు 5,400 మంది విద్యార్థుల భాగస్వామ్యం**
- **భారత్ వికాస్ పరిషత్ మహబూబాబాద్ శాఖ**





**తొలి సమయం, మహబూబాబాద్ ఆగష్టు31**
భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక "భారత్ కో జానో -- 2026" పరీక్షకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. 26 పాఠశాలలకు చెందిన సుమారు 5,400 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ పరీక్షలో పాల్గొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావన, భారతదేశ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, భౌగోళిక విశిష్టతలు, రాజ్యాంగం, విజ్ఞాన--సాంకేతిక రంగం, క్రీడలు, ప్రముఖ వ్యక్తులు మరియు దేశ విజయాలపై అవగాహన పెంపొందించడం "భారత్ కో జానో" కార్యక్రమ ప్రధాన లక్ష్యమని భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధులు తెలిపారు.
భారతదేశ గొప్పతనాన్ని, మన సంస్కృతి--సంప్రదాయాల విశిష్టతను విద్యార్థి దశ నుంచే తెలుసుకోవడం ద్వారా వారిలో దేశం పట్ల గౌరవం, బాధ్యత, సేవాభావం మరియు జాతీయ చైతన్యం పెంపొందుతాయని పేర్కొన్నారు. కేవలం పరీక్షలో మార్కులు సాధించడమే కాకుండా, "మన భారతదేశాన్ని తెలుసుకుందాం -- భారతీయులమని గర్విద్దాం" అనే స్ఫూర్తిని విద్యార్థుల్లో నింపడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఒకే రోజు 26 పాఠశాలల్లో సుమారు 5,400 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావడం మానుకోట శాఖకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులను భాగస్వాములను చేస్తూ పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.
పరీక్ష నిర్వహణకు సహకరించిన పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పరీక్ష నిర్వాహకులు, భారత్ వికాస్ పరిషత్ సభ్యులు మరియు ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల్లో జాతీయ చైతన్యం, సేవాభావం, విలువలు మరియు విజ్ఞానాన్ని పెంపొందించే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ -- మానుకోట శాఖ అధ్యక్షులు వొబిలిశెట్టి రామకృష్ణ, కార్యదర్శి జయప్రకాశ్ లోయ, కోశాధికారి గణేష్‌కృష్ణ, సీనియర్ సభ్యులు వి.వి. నాగేందర్, విశ్వనాథం, ఆవుల శ్రీనివాస్, భూపాల్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి లెనిన్ బాబు, , విజయ్ తదితరులు పాల్గొని పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు.

# అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**




**తొలి సమయం మహబూబాబాద్, ఆగస్ట్.31**
సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై ఉమ్మడి వరంగల్‌జిల్లా సమావేశాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ఎంపి లు కడియం కావ్య, పోరిక బలరాం నాయక్,ఉమ్మడి జిల్లాలకు సంబందించిన శాసనసభ్యులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. మంచి పనితీరు కనబరిచే అధికారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అక్రమాలకు పాల్పడే లేదా ప్రజలను ఇబ్బందులకు గురిచేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం వెనుకాడదని హెచ్చరించారు. 22ఏ నిషేధిత జాబితా, భూ సమస్యలు తదితర అంశాలపై అధికారులు నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలు తీసుకోవద్దని మంత్రి గారు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉత్తర్వులు జారీ చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదన్నారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రతి నెల కనీసం ఒకటి లేదా రెండుసార్లు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంస్కరణ ప్రజలకు చేరేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. తెలంగాణ లోని ప్రతి మారు మూల ప్రాంతానికి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నాం. ఇందిరమ్మ ఇండ్లు ఉన్న గ్రామాలు, వార్డుల్లోనే ఓట్లు అడుగుతాం ఇందిరమ్మ పరిపాలన కాలంలో రాష్ట్రం లో 25 లక్షల ఎకరాల భూములను పేదవారికి పంపిణీ చేసామన్నారు. అంతకుముందు కేసముద్రం మండలంలోని నారాయణపురం గ్రామంలో రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ తెలంగాణ లోని ప్రతి మారు మూల ప్రాంతానికి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఇందిరమ్మ ఇండ్లు ఉన్న గ్రామాలు , వార్డుల్లోనే ఓట్లు అడుగుతామన్నారు. ఈరోజు 780 మంది రైతులకు భూ ఆధార్ పట్టా పాస్ పుస్తకాలను పంపిణీ చేశామని నాలుగు రోజుల క్రితం తుంగతుర్తి లో 13 గ్రామాలకు చెందిన రైతులకు 3400 ఎకరాలకు పట్టాలను అందించాం భూభారతి తోనే ఇది సాధ్యమైందని రాష్ట్రంలో 125 సంవత్సరాల క్రితం చేసిన సర్వే మళ్లీ ఇప్పుడు చేస్తున్నామని ఈ సర్వే తో శాశ్వతంగా భూ సమస్యలు పరిష్కారం చేసి రాష్ట్రం లో కోటి మందిని కోశ్వరులు చేస్తామని అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉంటుందని అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో 1 కోటి 90 లక్షల వ్యయంతో నిర్మించిన 33/ 11, కె.వి. విద్యుత్ ఉప కేంద్రంను ప్రారంభించి ప్రాంగణంలో మొక్క నాటారు,మున్సిపల్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయలు ఇనుగుర్తి, దంతాలపల్లి, సిరోలు, నూతన భవనం నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, రాజ్య సభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ఎంపి పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే లు డాక్టర్ భూక్య మురళి నాయక్, కె.ఆర్ నాగరాజు , గండ్ర సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సత్యనారాయణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బానోతు సునీత, తదితరులు..

# అధ్వానంగా మారిన రోడ్డు.. రైతులు విద్యార్థులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు...

**ప్రజావాణిలో దరఖాస్తు వేసుకున్న లక్ష్మీపురం ( బి) గ్రామస్థులు**

**తొలి సమయం మహబూబాబాద్ ఆగస్టు 31**
మున్సిపాలిటీ పరిధిలోని ఇదుల పూసపల్లి నుండీ మహబూబాబాద్ మండలం, దర్గా తండ, లక్ష్మీపురం తండ లక్ష్మీపురం ( బి), కొమ్ముగూడెం తండ , జిల్లెళ్ల గూడెం గ్రామలల్లో సరైన రోడ్డు మార్గం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రయాణం చేయాలంటే ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని పయనించాల్సి వస్తుంది ముఖ్యంగా రైతులు ,విద్యార్థులు, వృద్ధులు, పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళలు ఎంతో బాధపడుతున్నారని తక్షణమే మా రోడ్లను మరమ్మతులు చేయాలని





కోరుతూ మహబూబాబాద్ జిల్లా ప్రజావాణి లో దరఖాస్తు చేసుకున్నారు
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లక్ష్మి పురం (బి )సర్పంచ్ కోట ఎల్లేష్ మాట్లాడుతూ.......
సుమారు 30 సంవత్సరాల క్రితం మా గ్రామాలకు రోడ్డు మార్గం వేసినారు, అది కాలక్రమేణా కాలక్రమేనా రోడ్డు పూర్తిస్థాయిలో తీవ్ర దెబ్బతిని పూర్తిగా ధ్వంసమై వాహనాలు నడుటకు వీలు లేకుండా రోడ్డు మార్గం ఉందని అన్నారు ఇటీవల రోజుల్లో స్థానిక ఎమ్మెల్యే మురినాయక్ గారు పంచాయతీరాజ్ శాఖ మరియు రోడ్డు భవనాల శాఖ అధికారులతో మారుమూల గ్రామాలైన గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేని వాటిని గుర్తించి తక్షణమే మరమ్మతులు ఏర్పాటు చేయాలని ఆ అధికారులు ఆదేశించడం జరిగింది. అందులో భాగంగా ఆ అధికారులకు మా గ్రామాన్ని గుర్తించి మాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని మా మారుమూల ప్రాంతల ప్రజలను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సురేందర్, చారి హరీష్, ఆటో యూనియన్ అధ్యక్షుడు సొంకు, మందుల రవితేజా, తరంజిత్ రెడ్డి, నెల్లుట్ల అజయ్, బండారి శేఖర్, కల్తీ ప్రవీణ్, కళ్యాణ్

## అంచనాల కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.






**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 31:**
హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్‌గా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన అధ్యక్షతన శాసనసభ కార్యాలయంలో కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. సమావేశానికి శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండా ప్రకాశ్ ముఖ్య అతిథులుగా హాజరై కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపులు, వివిధ శాఖల పనితీరు, ప్రభుత్వ అంచనాలు--వ్యయాలపై సమగ్రంగా చర్చించారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా నిధులను కేటాయించి, ప్రభుత్వ నిధులు సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవడమే కమిటీ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. ప్రజలకు మెరుగైన పాలన, అభివృద్ధి ఫలాలు అందేలా సమష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు పైడి రాకేశ్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యదవ్‌రెడ్డితో పాటు శాసనసభ, శాసనమండలి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇల్లందు మండలంలో కాంగ్రెస్ నేతల విస్తృత పర్యటన.





**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 31:**
ఇల్లందు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మండల రాంమహేష్ ఆధ్వర్యంలో ఇల్లందు మండలంలోని పొచారం తండా, బోయితండా, మాణిక్యారం, ముత్తారపుకట్ట, రొంపేడు, మామిడిగుండాల, సీపీఎస్ బస్తీ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, బలమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు రాంమహేష్ తెలిపారు. గ్రామ సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎట్టి హరికృష్ణ, ఇస్లావత్ సతీష్, జనగం కోటేశ్వరరావు, కాకటి భార్గవ్, మూతి కృష్ణ, పూనెం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంచనాల కమిటీ చైర్మన్ కనకయ్యకు భట్టి విక్రమార్క అభినందనలు.



**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు , 31:**
ఇల్లందు, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్‌గా నియమితులైన కనకయ్యను భట్టి విక్రమార్క శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యా సంస్థల్లో స్కౌట్--గైడ్స్ ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేయాలి

**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు. 31:**
ఇల్లందు మండల పరిధిలోని విద్యా సంస్థల్లో స్కౌట్ అండ్ గైడ్స్ మాస్టర్లు, కెప్టెన్లతో ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. స్కౌట్ మాస్టర్, గాయత్రి పరివార్ యుగనిర్మాణ్ మిషన్ జిల్లా కన్వీనర్ డా. సతీష్ ఖండేల్వాల్ సోమవారం ఇల్లందులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ధన్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ సందీప్‌లకు వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా డా. సతీష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో స్కౌట్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు ఎంతో




ఉపయోగపడతాయని తెలిపారు. 1995లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో స్కౌట్స్ అందించిన సేవలను గుర్తుచేశారు. అప్పట్లో విద్యార్థులు ప్రజాసేవలో చురుకుగా పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి తమ వంతు సహకారం అందించారని పేర్కొన్నారు.ప్రస్తుతం కూడా విద్యార్థులను వివిధ సామాజిక, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం మండల, మున్సిపల్ పరిధిలోని విద్యా సంస్థలకు చెందిన స్కౌట్ అండ్ గైడ్స్ మాస్టర్లు, కెప్టెన్లతో ప్రత్యేక ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ సేవా కార్యక్రమాలపై కార్యాచరణ రూపొందించాలని కోరారు. వినతిపత్రాలను స్వీకరించిన ఎంపీడీవో ధన్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ సందీప్ సానుకూలంగా స్పందించినట్లు డా. సతీష్ తెలిపారు. విద్యార్థులను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# జమ్మికుంట తండా కుంటలో చేప పిల్లల విడుదల

### స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ ఘనంగా..

### సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి

**తొలి సమయంమహబూబాబాద్/మరిపెడ ఆగస్టు 31**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని జమ్మికుంట తండాలో చేప పిల్లల విడుదలతో పాటు స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో మత్స్య సంపదను అభివృద్ధి చేయడం, మత్స్యకార కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా కుంటలో చేప పిల్లలను విడుదల చేశారు. అదే విధంగా అర్హులైన తండావాసులకు స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు. సర్పంచ్ బానోతు విజయ్ కౌర్ కిషన్ సింగ్, సేవాలాల్ సేవా సమితి ఉపాధ్యక్షుడు, యువ నాయకుడు ధారావతు వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా జమ్మికుంట తండా పరిధిలోని కుంట వద్ద చేప పిల్లలను విడుదల చేశారు. కుంటల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా స్థానికంగా మత్స్యకారులకు ఉపాధి లభించడంతో పాటు వారి కుటుంబాలకు అదనపు ఆదాయ వనరులు సమకూరుతాయని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మత్స్య సంపదను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

**స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ**
చేప పిల్లల విడుదల అనంతరం తండాలో స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హులైన




కుటుంబాలకు డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు. రేషన్ కార్డులు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో కీలకమని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని తండావాసులు పేర్కొన్నారు. స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీతో తమకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు విజయ్ కౌర్ కిషన్ సింగ్ మాట్లాడుతూ తండా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.
సేవాలాల్ సేవా సమితి ఉపాధ్యక్షుడు, యువ నాయకుడు ధారావతు వెంకటేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి యువత ముందుండాలని పిలుపునిచ్చారు. తండా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో భోజ్యా, సాగర్, ప్రవీణ్, సురేష్, శ్రీను, వెంకన్న, సతీష్ తదితరులు, తండావాసులు, యువకులు పాల్గొన్నారు. చేప పిల్లల విడుదల, స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు ఒకేసారి నిర్వహించడంతో తండాలో సందడి నెలకొంది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు తండావాసులు అభినందనలు తెలిపారు.

# ఉకే శిరీషకు న్యాయం చేయాలని ఆదివాసీల కొవ్వొత్తుల నిరసన



**తొలిసమయం, ఇల్లందు ఆగస్టు, 31:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం సుదిమల్ల గ్రామంలో ఉకే శిరీషకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ ప్రజలు సోమవారం కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో సుదిమల్ల గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఉకే లక్ష్మీనారాయణ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు చింత ఉపేందర్, మండల శాఖ నాయకులు, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూ ఉకే శిరీషకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు శాంతియుతంగా తమ నిరసనలు, పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి తమ నిరసనను వ్యక్తం చేశారు.


# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

**అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి**
**తొలి సమయం మహబూబాబాద్/మరిపెడ ఆగస్టు 31**
మహబూబాబాద్ జిల్లా మరిపెడమండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరుతూ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి అర్జీదారుల నుంచి పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మండలంలోని గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, ప్రభుత్వ పథకాలు, రెవెన్యూ తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రభుత్వం అందిస్తున్న ప్రజావాణి వంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. అర్జీదారులు సమర్పించే దరఖాస్తుల్లో పూర్తి వివరాలు, అవసరమైన ఆధారాలు అందజేస్తే సమస్యల పరిష్కారం మరింత సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవి, సూపరింటెండెంట్ యాకూబ్, జూనియర్ అసిస్టెంట్ గోపితో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారులకు వివరించి, పరిష్కారం కోసం దరఖాస్తులను అందజేశారు.






# యష్ ‘టాక్సిక్’ సునామీ.. ట్రోలింగ్ ఎఫెక్ట్ ఉన్నా.. 4 రోజుల్లో రూ. 254 కోట్లు!

రాకింగ్ స్టార్ యష్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా ‘టాక్సిక్: ఎ ఫెయిరీ టెల్ ఫర్ గ్రోన్-అప్స్’ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. సినిమాలోని హింసాత్మక సన్నివేశాలు, రొమాంటిక్ ట్రాక్స్ మరియు మహిళలను చూపించిన విధానంపై సోషల్ మీడియాలో విమర్శలు, ట్రోలింగ్ వస్తున్నప్పటికీ కలెక్షన్లపై మాత్రం ఎలాంటి ప్రభావం పడలేదు. విడుదలైన కేవలం 4 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 254.75 కోట్ల గ్రాస్ కలెక్షన్లను రాబట్టి సంచలనం సృష్టిస్తోంది. తాజా నివేదిక ప్రకారం ఈ సినిమా నాల్గవ రోజు దేశవ్యాప్తంగా సుమారు రూ. 24.50 కోట్ల నెట్ కలెక్షన్లను సాధించింది. దీంతో భారత్‌లో నాలుగు రోజుల మొత్తం నెట్ కలెక్షన్లు రూ. 190.45 కోట్లకు చేరగా, ఇండియా గ్రాస్ కలెక్షన్లు రూ. 227.50 కోట్లకు చేరుకున్నాయి. శుక్రవారంతో పోలిస్తే శనివారం దేశీయ వసూళ్లలో సుమారు 9.9 శాతం స్వల్ప తగ్గుదల కనిపించినప్పటికీ, వీకెండ్ కావడంతో వసూళ్లు పటిష్టంగానే సాగాయి. ఇక ఓవర్సీస్‌లో శనివారం రూ. 4 కోట్లు రాబట్టడంతో, విదేశీ గడ్డపై మొత్తం కలెక్షన్లు రూ. 27.25 కోట్లకు తాకాయి. కాగా, ఆగస్టు 26న కన్నడ, హిందీ, తమిళం, తెలుగు, మలయాళం మరియు ఇంగ్లీష్ భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రంలో హుమా ఖురేషి, రుక్మిణి వసంత్, తారా సుతారియా, నయనతార మరియు కియారా అద్వానీ కీలక పాత్రల్లో నటించారు.

# బాలయ్య -- కొరటాల సినిమాలో కోలీవుడ్ స్టార్ హీరో.!

టాలీవుడ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం చర్చ జరుగుతున్న కాంబినేషన్ నందమూరి బాలకృష్ణ మరియు మాస్ డైరెక్టర్ కొరటాల శివ కలయిక. ‘దేవర’ సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న కొరటాల శివ, తన తదుపరి ప్రాజెక్ట్‌ను నందమూరి బాలకృష్ణ హీరోగా తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. తాజాగా ఈ సినిమా గురించి ఫిల్మ్ నగర్ వర్గాల్లో వినిపిస్తున్న కొన్ని వార్తలు అటు నందమూరి అభిమానుల్లో, ఇటు సినీ వర్గాలలో విపరీతమైన అంచనాలను పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో బాలకృష్ణను ఇప్పటివరకు చూడని సరికొత్త మాస్ అవతార్‌లో దర్శకుడు చూపించబోతున్నట్లు తెలుస్తోంది. కేవలం యాక్షన్ కే పరిమితం కాకుండా, కథలో బలమైన ఫ్యామిలీ ఎమోషన్స్‌కు కొరటాల శివ పెద్దపీట వేస్తున్నారట. ఇప్పటివరకు ఆయన తెరకెక్కించిన సినిమాలన్నింటికీ ఒక బలమైన సామాజిక నేపథ్యం లేదా ప్రత్యేకమైన బ్యాక్‌డ్రాప్ ఉండటం విశేషం. ఇప్పుడు ఈ సినిమా కోసం కూడా అదే స్థాయిలో ఒక యూనిక్ బ్యాక్‌డ్రాప్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రస్తుతం నెటిజన్లు మరియు సినీ విశ్లేషకులు ఈ సినిమా కథ ఏ నేపథ్యంతో సాగుతుందనే దానిపై సోషల్ మీడియాలో రకరకాల చర్చలు జరుపుతున్నారు. అంతేకాకుండా, ఈ సినిమాలో ఒక ప్రత్యేకమైన కీలక పాత్ర కోసం కోలీవుడ్ స్టార్ హీరో ఆర్యను సంప్రదించే పనిలో కొరటాల శివ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో ఆర్య ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడని, ఆయన పాత్ర సినిమాకే ఒక మేజర్ హైలైట్‌గా నిలుస్తుందని సమాచారం. కథా చర్చలు పూర్తి కావడంతో త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. హ్యాట్రిక్ విజయాల జోరుమీదున్న బాలయ్య బాబుతో, మాస్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే కొరటాల శివ చేతులు కలపడంతో బాక్సాఫీస్ వద్ద మరో సంచలనం ఖాయమని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.





# ఓటీటీలోకి ‘కొరియన్ కనకరాజు’.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే!

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వచ్చిన హారర్ కామెడీ చిత్రం ‘కొరియన్ కనకరాజు’. థియేటర్లలో ప్రేక్షకులను కడుపుబ్బా నవించిన ఈ సినిమా, ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో సెప్టెంబర్ 4, 2026 నుంచి ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు తెలుస్తుంది. తెలుగుతో పాటు ఇతర ప్రధాన భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రాబోతుంది. ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, సత్య కామెడీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. తమన్ సంగీతం అందించిన ఈ సినిమాను ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, యువి క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించాయి. థియేటర్లలో అలరించిన ఈ మూవీ ఓటీటీలో ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అనంతపురం జిల్లా పెనుగొండకు చెందిన కనకరాజు (వరుణ్ తేజ్) చెక్కభజన ప్రదర్శనలు చేస్తూ సరదాగా గడిపేస్తుంటాడు. కియా ఫ్యాక్టరీలో పనిచేసే చైత్ర (రితికా నాయక్)ను ప్రేమిస్తాడు. ఇదే సమయంలో కొరియా నుంచి వచ్చిన ఓ గ్యాంగ్‌స్టర్ ఆత్మ కనకరాజు శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఆ ఆత్మ ఎవరిది? దాని లక్ష్యం ఏమిటి? దాని నుంచి బయటపడేందుకు కనకరాజు ఎందుకు కొరియా వెళ్లాల్సి వచ్చింది? అనేదే మిగతా కథ.

# మైత్రీ మూవీ మేకర్స్ తొలి హారర్ మూవీ ‘418’..

## రిలీజ్ ఎప్పుడో తెలియక ఫ్యాన్స్‌లో పెరుగుతున్న ఆసక్తి!




మైత్రీ మూవీ మేకర్స్ ప్రస్తుతం వరుస విజయాలతో టాలీవుడ్‌లో జోరు మీద ఉంది. తాజాగా ‘ఇరుముడి’తో భారీ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ను అందుకున్న ఈ నిర్మాణ సంస్థ.. మరోవైపు విభిన్న కథాం శాలతో తెరకెక్కుతున్న పలు క్రేజీ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తోంది. అయితే ఈ బ్యానర్ నుంచి రాబోతున్న తొలి హారర్ థ్రిల్లర్ ‘418’ మాత్రం ఇంకా రిలీజ్ డేట్ కోసం ఎదురుచూస్తోంది. ఇప్పటికే సినిమా విడుదలకు సిద్ధంగా ఉన్నప్పటికీ.. కొత్త విడుదల తేదీపై మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోవడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరుగుతోంది. ‘418’ చిత్రానికి కీర్తన్ నాగగౌడ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రశాంత్ నీల్ ఈ ప్రాజెక్ట్‌కు బ్యాకింగ్ అందిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ప్రీతి పగడాల కథానాయికగా నటిస్తున్నారు. నిజానికి ఈ చిత్రాన్ని 2026 జూలై 31న థియేటర్లలో విడుదల చేయాలని మేకర్స్ మొదట నిర్ణయించారు. అయితే విడుదలకు కొద్ది రోజుల ముందు అనూహ్యంగా సినిమాను వాయిదా వేశారు. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని చిత్ర బృందం అప్పట్లో వెల్లడించింది.అయితే జూలై చివరిలో రిలీజ్ వాయిదా పడినప్పటి నుంచి దాదాపు నెల రోజులు గడిచినా.. ఇప్పటివరకు కొత్త రిలీజ్ డేట్‌ను మాత్రం అధికారికంగా ప్రకటించలేదు. దీంతో అసలు ‘418’ సినిమా ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే ప్రశ్న ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మైత్రీ మూవీ మేకర్స్ పేరు టాలీవుడ్‌లో భారీ కమర్షియల్ సినిమాలతో పాటు విభిన్న కథలను తెరకెక్కించే నిర్మాణ సంస్థగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఈ నేపథ్యంలో ఆ బ్యానర్ నుంచి వస్తున్న తొలి హారర్ థ్రిల్లర్ కావడంతో ‘418’పై మొదటి నుంచే ఆసక్తి నెలకొంది.ఇప్పటివరకు సినిమాకు సంబంధించిన కథ, పాత్రలు, కీలకమైన అంశాలను మేకర్స్ పెద్దగా బయటకు వెల్లడించలేదు. దీంతో సినిమా కాన్సెప్ట్ ఏంటి? ఇందులో ఎలాంటి హారర్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయి? అనే విషయాలపై ప్రేక్షకుల్లో ఆసక్తి కొనసాగుతోంది. ప్రశాంత్ నీల్ పేరు ఈ ప్రాజెక్ట్‌తో అనుసంధానం కావడం కూడా సినిమాపై అంచనాలు పెరగడానికి మరో కారణంగా మారింది. కీర్తన్ నాగగౌడ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని అందించబోతోందనేది తెలియాలంటే మరికొంత సమయం వేచి చూడాల్సిందే.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...